ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసే అధికారం ఐఎంఏ ప్రతినిధులకు లేదు

-ఐఎంఏ ప్రతినిధులకు షోకాజ్ నోటీసులు జారీచేసిన డిఎంహెచ్ఓ

గజ్వేల్, జూన్ 19 (ప్రభాతవార్త): ఐఎంఏ అసోసియేషన్ ప్రతినిధులు, డాక్టర్లు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీచేసే అధికారాలులేవని డిఎంహెచ్ఓ డాక్టర్ పల్వన్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్‌కు చెందిన ఐఎంఏ అసోసియేషన్ ప్రతినిధులు కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే దాడులు నిర్వహించిన ఐఎంఏ ప్రతినిధులకు షోకాజ్ నోటీసులు జారీచేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీ నిర్వహించే అధికారాలు ఐఎంఏ ప్రతినిధులకుగానీ, డాక్టర్లకుగానీ లేవని, ఎవరైనా అర్హతలేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే తమ దృష్టికి తీసుకురావాలే తప్ప వైద్యులు తనిఖీలు చేయరాదన్నారు. ఇక ముందు ఐఎంఏ ప్రతినిధులు దాడులు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేట్ ఆసుపత్రులపై, స్కానింగ్ సెంటర్లపై పర్యవేక్షించే అధికారాలు కేవలం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు మాత్రమే ఉంటుందని, ఈ విషయాన్ని ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు గమనించాలని తెలిపారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలి

-మంత్రిని కోరిన గిరిజన సంక్షేమ సంఘం

చౌటకూరు. జూన్ 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెం తండాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జైపాల్‌నాయక, పూల్సింగ్‌నాయక్, విద్యార్థి సంఘం అధ్యక్షులు రాజేంద్రనాయక్‌లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాను సంగారెడ్డిలోని మంత్రి నివాసంలో వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాఠశాలలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన చేస్తున్నారన్నారు. గిరిజన విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అందుకునేందుకు పాఠశాలను కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని వినతి చేశారు. ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని 10కి పైగా గిరిజనతండాలు ఉన్నాయని, కళాశాల అందుబాటులోలేక విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేయాల్సి వస్తోందని చెప్పారు. అప్‌గ్రేడ్ చేసి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడాలని మంత్రిని వినతిచేశామని, మంత్రి సానుకూలంగా స్పందించాలని గిరిజన సంఘం నాయకులు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించేలా ప్రతి కార్యకర్త, నాయకులు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన కరీంనగర్ వెళ్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ స్వగృహంలో తేనెటి విందు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర సర్కారు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు అందేలా చూడాలన్నారు. సిద్దిపేటనియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ నేతృత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న సర్కారుకు ప్రజలు అండగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), నాయకులు కలీం, పూజల గోపికృష్ణ, సాకి అనంద్, లక్ష్మీ, సాంబమూర్తి, సందీప్‌యాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ సముదాయాల్లో

మౌలిక వసతులు కల్పించాలి

-అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

అధికారులకు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

రామచంద్రాపురం, జూన్ 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ 1,2 సముదాయాల్లో మౌలిక వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్ సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎం.సంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ విద్యను సమీక్షించి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల తరగతి గదులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల నమోదు, టాయిలెట్స్ తదితర వసతులపై డిఈఓ వెంకటశ్వర్లుతో చర్చించారు. అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని ఎఈఓ పిపి రాథోడ్‌ను ఆదేశించారు. వైకుంఠధామం, బరియల్ గ్రౌండ్‌ల ఏర్పాట్లకు స్థల సేకరణకు సంబంధించి రామచంద్రాపురం తహసీల్దార్ సంగ్రామ్‌రెడ్డిలో సమీక్షించారు. వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డిగ్నిటి హౌసెస్ అసోసియేషన్‌లు, కమిటీలు త్వరగా ఏర్పాటు చేసుకుని ఎన్నికల ప్రక్రియ పూర్తి పూర్తిచేయాలని గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటి పన్నుల నిర్ధారణ త్వరగా పూర్తి పూర్తి చేయాలన్నారు. వీధి దీపాలు, స్టాప్ బోర్డ్స్ స్పీడ్ బ్రేకర్లు, రేడియల్ రోడ్లలో ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు సూచించారు. చిన్నారులను దృష్టిలో పెట్టుకుని కొత్త అంగన్‌వాడి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. కత్త ఎస్‌హెచ్‌జి గ్రూప్‌లను ఏర్పాటు చేసి వారి ద్వార కొత్త రేషన్ షాపులను ఏర్పాటు చేయాలన్నారు. గృహజ్యోతి పథకాన్ని అమలు చేయాలన్నారు. బిఎస్ఎన్ఎల్ సిగ్నలింగ్ కమ్యూనికేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డిఈఓ వెంకటేశ్వర్లు, సిడిపిఓ జయరాం, మున్సిపల్ డీఈఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈఈ ఆర్ అండ్ బి రమేష్, తహసీల్దార్‌లు సంగ్రామ్‌రెడ్డి రంగారావు, ఏంఈఓ పిపి రాథోడ్, ఏఈఈలు సాయి మౌనిక, సత్యనారాయణ, శివశంకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి నిఖిలేశ్వర్, మున్సిపల్ ఆర్ఓ వెంకట రామయ్య, మేనేజర్ అఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ నామినేషన్ పంపాలి : డిఇవో

సంగారెడ్డి టౌన్, జూన్ 19, ప్రభాతవార్త: విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలకు పదును పెట్టేందుకు ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ వేదికగా ఉంటుందని జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోని ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి 5 నామినేషన్‌లను ఆన్‌లైన్‌లో పంపాలని ఆదేశించారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి, రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి, సకురా జనాన్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంకు ఎంపిక అయితే విద్యార్థులకు మంచి భవిష్యత్తుకు పునాది అవుతుందన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఆన్‌లైన్‌లో నామినేషన్‌లను పంపేలా చొరవ తీసుకోవాలని డిఈతో వెంకటేశ్వర్లు సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి పి సిద్దారెడ్డి (6302290235)ను సంప్రదించాలన్నారు.

ఏడుపాయలకు 30 కాటేజీలు మంజూరు చేయండి

మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

పాపన్నపేట, జూన్ 19, ప్రభాతవార్త : తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ఏడుపాయలకు 30 కాటేజీలు మంజూరు చేయాలని రాష్ట్ర టూరిజం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్లు మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఏడుపాయలకు అనునిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారని అన్నారు. 2007లో ఈ టెంపుల్‌ను రాష్ట్ర ఫెస్టివెల్‌గా ప్రకటించారని చెప్పారు. 2008లో అప్పటి స్టేట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వార మంత్రి గీతారెడ్డి రూ.1.50 కోట్లు మంజూరు చేసి, కాటేజీలు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం భక్తులకు సరిపడా నత్రాలు లేక చాలా మంది, చెట్ల కింద వర్షానికి తడుస్తు, ఎండకు ఎండుతు వంటలు చేసుకుంటున్నారని వాపోయారు. కార్పొరేషన్ చైర్మన్ స్పందించి 30 కాబే జీలు, అండర్ గౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

హుస్నాబాద్ రూరల్, జూన్ 19, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను టీచర్లు సబ్జెక్టు ఎలా చెబుతున్నారు ? మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యఉన్నా చెప్పాలన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఒక్కొక్కరు, ఒక్కొక్కరి చొప్పున పిల్లలను పాఠశాలలకు తీసుకొచ్చే విధంగా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. వంట సిబ్బందితో మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఐసిటిసి, ఆయుష్ క్లినిక్‌లో ఎవరూ లేనికారణంగా వారి తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రి వేళల్లో సిబ్బంది అందుబాటులోనే ఉండాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి సిబ్బంది హుస్నాబాద్‌లో బ్లెడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని సూచించగా తప్పనిసరిగా వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఫార్మా, మెడికల్ స్టోర్స్‌లో రిజిష్టర్‌లు మెయిన్‌టెన్ చేయాలని కాలం చెల్లిన మందులు వాడకూడదన్నారు. అనంతరం రోగులతో మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించాలని, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ లక్ష్మారెడ్డి మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం...

పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్‌లో నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఇంజనీరింగ్ శాఖలైన ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, నీరుపారుదల, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. అగ్రిమెంట్ అయిన పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన కలెక్టర్...

హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువుకట్టను పర్యాటక కేంద్రంగా మార్చేందుకు జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం జిల్లా కలెక్టర్ హైమావతి సందర్శించి పరిశీలించారు. జరుగుతున్న పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత పాటించాలని, పనులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆవేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, ఏఈ మహేష్ తదితరులు ఉన్నారు.

కోహెడ మండలంలో...

కోహెడ మండలంలోని సముద్రాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన భూభారతి – నూతన ఆర్‌వోఆర్ చట్టంపై అవగాహన సదస్సును కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తిచేసి పరిష్కరించాలన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. దరఖాస్తుల వివరాలు కచ్చితంగా తెలుసుకోవాలన్నారు.

అక్కన్నపేటలో....

మండలంలోని గౌరవెల్లిలో నిర్మించిన ప్రాజెక్టును కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు సుందరీకరణపనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత పాటించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చెరువు టిఎఫ్‌టి లెవల్ ప్రాకారం హద్దులు వేయాలని ఇరిగేషన్ అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టు అత్యధిక ప్రాదాన్యత ఇస్తుందని ప్రాజెక్టు నిర్మాణం దాదాపు పూర్తయినందున డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ నిర్మాణం ద్వార అయ్యేలా భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ సదస్సులపై అవగాహన పెంచుకోవాలి

342 గ్రామాల్లో భూభారతి గ్రామ సభలు.. 28,118 దరఖాస్తుల స్వీకరణ.. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టేక్మాల్, జూన్ 19 ప్రభాతవార్త:

భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులు మెదక్ జిల్లాలో 90 పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా టేక్మాల్ మండలంలో ఎల్లంపల్లిగ్రామంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025, రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 3 నుండి 20వ తేదీ వరకు చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు సత్ఫలితాల దిశగా ముందుకు పోతున్నాయని రైతులు ఎవరూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా చర్యలు తీసుకుంటూ తహసీల్దార్ నేతృత్వంలో బృందాలు గ్రామ గ్రామానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులు దగ్గర దరఖాస్తుల స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నారని, భూభారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులు త్వరలో పరిష్కారం అవుతాయని చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే సంబంధిత వెబ్ సైట్‌లో అప్‌లోడ్‌చేయాలని ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, భూభారతి చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డుల వివరాలతో సరిపోల్చుకుని, క్షేత్రస్థాయి విచారణను పకడ్బందీగా జరపాలని అన్నారు. ప్రభుత్వం పేదవారి సొంత ఇంటి కలను నిజం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ప్రభుత్వం పేదవారి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ఈ పథకం జిల్లాలో క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఉన్నారని, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉంటూ పనులు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీలలో సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ పనులలో వేగంగా చేపట్టేందుకు చైతన్యపరచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇసుక తదితర సౌకర్యాలను నిబందనల మేరకు కల్పించుటకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ప్రత్యేక అధికారులు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు వార్డు అధికారులు హౌసింగ్ రెవెన్యూ పంచాయతీరాజ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యాలను షెడ్యూల్ ప్రకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తులసీరాం, అధికారులు సాయి శ్రీకాంత్, సందీప్, శ్రీనివాస్, రియాజొద్దీన్, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లంపల్లి గ్రామంలో తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

గజ్వేల్ గడ్డపై మైనంపల్లి అడుగుపెడితే సహించం

గ్రూపు రాజకీయాలు ప్రోత్సహిస్తున్న మైనంపల్లి..గజ్వేల్ గడ్డ నర్సారెడ్డి అడ్డ.. మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయమోహన్

గజ్వేల్, జూన్ 19 (ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శకునిలా మారి గజ్వేల్ నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు ప్రోత్సహిస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని గజ్వేల్, కొండపాక, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయమోహన్, వైస్ చైర్మన్లు సర్దార్‌ఖాన్, ప్రభాకర్‌గుప్త, పరశురాంలు విమర్శించారు. గురువారం గజ్వేల్‌లో వారు మాట్లాడుతూ గజ్వేల్‌తో పాటు సిద్దిపేట జిల్లాలో మైనంపల్లి హనుమంతరావు గ్రూపు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారి స్థానికంగా ఉన్న నాయకులకు నామినేటెడ్ పోస్టుల భర్తీకి అడ్డం పడుతున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన కార్యకర్తలను కాకుండా స్థానికంగా ఉన్న కొందరు కోవర్టులను ప్రోత్సహిస్తూ కోటరీ ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి వ్యతిరేకంగా మంత్రులకు వివరించడం సిగ్గుచేటన్నారు. గజ్వేల్ గడ్డమీద మైనంపల్లి హనుమంతరావు అడుగుపెడితే సహించబోమని హెచ్చరించారు. మీకు దమ్ముంటే మల్కాజిగిరి, మెదక్‌లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. గత ఎంపి ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో 32971 ఓట్లు పెరగగా నీ తనయుడు ఎమ్మెల్యేగా ఉన్న మెదక్‌లో 31538 ఓట్లు ఎందుకు తగ్గాయో చెప్పాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ గడ్డ నర్సారెడ్డి అడ్డ అని, గజ్వేల్ రాజకీయాల్లో ఎవరు తలదూర్చినా ఊరుకోమని హెచ్చరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పెద్దన్నలా వ్యవహరించాల్సిన మైనంపల్లి కొంత మందిని వెంట వేసుకొని కోవర్టు రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు. గతంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ పర్యటనకు వచ్చి ప్రతిపక్ష నాయకులను తిట్టి కాలనీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని పెద్దన్నలా చెప్పి తప్పుకున్న ఘనత నీదన్నారు. స్వచ్ఛమైన రాజకీయం చేస్తే తాము ప్రోత్సహించేవారమని, కానీ మైనంపల్లిలో ఒక విధమైన అహంకారం, పెత్తందారి పోకడ కనిపిస్తుందన్నారు. నర్సారెడ్డితో పాటు గజ్వేల్ నియోజకవర్గం లోఉన్న కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సొంత డబ్బు ఖర్చుపెట్టి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తుండగా గజ్వేల్‌లో మైనంపల్లి అడుగుపెట్టి కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. మొన్న జరిగిన ఎంపి ఎన్నికల్లో నీలం మధు ఓటమికి కారణం మైనంపల్లి హనుమంతరావు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రఘునందన్‌రావు గెలుపు కోసం మైనంపల్లి హనుమంతరావు కోవర్టు రాజకీయాలు చేశారని, బిజెపి, బిఆర్ఎస్‌లకు కోవర్టుగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సిద్దిపేట జిల్లాలో మైనంపల్లి రాజకీయం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ల పదవులకు నర్సారెడ్డికి ఒక పదవికి కోటి రూపాయలు ఇచ్చామనిచెప్పి బదనాం చేస్తున్నారని, కాంగ్రెస్‌పార్టీలో కష్టపడినందుకు మాకు నామినేటెడ్ పదవులు దక్కాయన్నారు. దైవసాక్షిగా ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వలేదని వెంకటేశ్వరస్వామి చిత్రపటంపై ప్రమాణం చేశారు. కార్యక్రమంలో పార్టీ వర్గల్ మండల అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, మర్కుక్ మండల అధ్యక్షుడు కనకయ్య, జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, సాజిద్‌బేగ్, ఏఎంసి డైరెక్టర్లు అక్కారం యాదగిరి, డాక్టర్ వాహిద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు సమీర్, రవీందర్‌గుప్త, గుంటుకు శ్రీను, జంగం రమేష్‌గౌడ్, మైనార్టీ మాజీ మండల అధ్యక్షుడు అజ్గర్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు కొనమైన కన్నాయాదవ్, అరుణ్‌కుమార్, శ్రావణ్ కుమార్, బాలు, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి చిత్రపటంపై ప్రమాణం చేస్తున్న ఏఎంసి చైర్మన్లు

మాట్లాడుతున్న సీపీ డాక్టర్ అనురాధ

మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి

సిపి డాక్టర్ అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

షీటీమ్, భరోసా సెంటర్ సిబ్బంది, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సీపీ డాక్టర్ అనురాధ ఆదేశించారు. సీపీ కార్యాలయంలో గురువారం షీటీమ్, భరోసా సిబ్బందితో మహిళల, పిల్లల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. షీటీమ్, భరోసా, స్నేహిత సిబ్బంది మహిళల రక్షణకు పెద్దపీట వేయాలన్నారు. మహిళలకు, అడ పిల్లలకు షీటీమ్ రక్షణ కల్పిస్తుందన్న భరోసా ఇచ్చేలా విధులు నిర్వహించాలన్నారు. ఈవిటీజింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాలికల, యువతుల, మహిళల రక్షణే ప్రథమ కర్తవ్యమ న్నారు. ఎప్పుడు ఏ సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలన్నారు. నూతనచట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. హాట్ స్పాట్స్‌పై మరింత నిఘా పెంచాలన్నారు. ర్యాగింగ్ చట్టాలపై సైతం విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మహిళలను, పిల్లలను కావాలని ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ సీఐ దుర్గ, ఎస్‌బి సీఐ శ్రీధర్‌గౌడ్, పోలీసు అధికారులు, సిబ్బంది మల్లేశం గౌడ్, పరశురామ్, షీటీమ్, భరోసా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపిలోకి గాడిపల్లి భాస్కర్?

-రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరనున్న భాస్కర్?

గజ్వేల్, జూన్ 19 (ప్రభాతవార్త): బిఆర్ఎస్ ప్రభుత్వంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌చైర్మన్‌గా పనిచేసిన గాడిపల్లి భాస్కర్ మాజీ సిఎం కెసిఆర్ సారధ్యంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధిలో పాలుపంచుకున్నారు. అనంతరం కెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బిఆర్ఎస్‌లో తనకు సముచిత స్థానం లేకపోవడంతో

సెన్సార్ బోర్డు మాజీ డైరెక్టర్‌కు సన్మానం



నోముల ప్రకాశరావును సత్కరిస్తున్న దృశ్యం

సికింద్రాబాద్, జూన్ 19 ప్రభాతవార్తః సెన్సార్‌బోర్డు మాజీ డైరెక్టర్, కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ నోముల ప్రకాశరావును ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ ఆఫ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీపీసీ) తెలంగాణ రాష్ట్ర మీడియా చైర్మన్ కిరణ్ బేజాడి మర్యాదపూర్వకంగా కలిశాలరు. ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నోముల ప్రకాష్ మాట్లాడుతూ యువ కిశోరం ఉత్సాహవంతుడైన కిరణ్ బేజాడి తెలంగాణ మీడియా చైర్మన్‌గానే కాకుండా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఆయనకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షు డు సత్యం రాంపల్లి, జనరల్ సెక్రటరీ మున్నూరు చందు, నాగులూరి శ్రీనివాస్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు, భక్తులు, పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం : కావ్యాకిషన్‌రెడ్డి

బాలాజీభవన్‌లో పూజా కారక్రమాన్ని నిర్వహిస్తున్న కావ్యాకిషన్‌రెడ్డి

సైఫాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి), హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్ నగర్‌లోని బాలాజీ భవన్‌లో అటల్ బిహారి వాజ్‌పేయి ఫౌండేషన్ బర్కత్‌పుర నేతృత్వంలో యోగ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బోగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి జి.కావ్యాకిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె జ్యోతి ప్రజ్వలనం చేసి యోగ కార్యక్రమాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగను నేర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని చెప్పారు. పంజలి యోగ మాస్టర్ శివశంకర్ అందరిచే యోగాసనాలు చేయించడం జరింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఉప కార్యనిర్వాహణాధికారి చేతుర్వేదుల సత్యనారాయణ, ప్రతినిధి నీరజ, ధర్మ ప్రచార పరిషత్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి, ప్రోగ్రాం అసిస్టెంట్ హరినాథ్, నీరజాఅన్నమయ్య, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటిన బిజెపి నేతలు

అత్తాపూర్ జూన్ 19,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తల్లి వందనం కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ గవర్నమెంట్ స్కూల్ దగ్గర బిజెపి నేతలు మొక్కలు నాటారు. అనంతరం రాజేంద్రనగర్ డివిజన్ సమావేశంలో పలు కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ....రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు 20 జూన్ యోగ డే సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో జరిగే యోగా కార్యక్రమానికి తరలివెళ్లాలన్నారు. 21 జూన్ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ తరపున అగ్రికల్చర్ యూనివర్సిటీ యోగ కార్యక్రమం ఉంటుందన్నారు. 23 జూన్ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం భాగంగా రాజేంద్రనగర్ డివిజన్ 60 బూతులో భాగంగా ప్రతి బూతులో 100 చెట్లు నాటలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, బొక్క బాల్‌రెడ్డి ,సత్యనారాయణ ముదిరాజ్,హరి కిషన్ జి,సోల్కర్ రెడ్డి,బాబు రావు,వాసు,రవీంద్ర,కోరని క్రాంతి ,శ్రీకాంత్ రెడ్డి,వనిత రెడ్డి, బండారి బాలకృష్ణ,మల్లేష్ చారి, వెంకటేష్ ,శ్రీనివాస్ రెడ్డి మల్లేష్ ,రమణ, తిరుమలేష్, పద్మావతి,వేణు గోపాల్,స్వప్న రెడ్డి,కవిత,తుంగ ఇంద్ర రెడ్డి ,సరి తారెడ్డి ,శశి, రాజశేఖర్‌రెడ్డి,పవన్ , పి వంశీ,యాదగిరి,పవన్ రాజ్, లక్ష్మి నారాయణ,పెంటయ్య ,కిరణ్ జంగయ్య , గైనేశ్వర్, వెంకటేష్ మరియు నాయకులు పాల్గొన్నారు

నేడు సాయిబాబా దేవాలయంలో వార్షికోత్సవ పూజలు

అత్తాపూర్ జూన్ 19, ప్రభాతవార్త : ఆలయాలు ప్రశాంతతకు నిలయాలుగా నిలుస్తాయని ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని సాయి బాబా ఆలయ కమిటీ సభ్యులు సామ ఇంద్రపాల్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ సాయినాథ స్వామి వారి రెండవ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ....ఉప్పర్‌పల్లిలోని శ్రీసాయినాథుడి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం శనివారం(నేడు) అంగరంగ వైభవంగా జరుపుతున్నామని ఉదయం 6 గంటలకు మంగళవాయిద్యములు 7 గంటలకు స్వామివార్లకు పంచామృతాభిషేకం, 9గంటలకు మూలమంత్ర హోమాలు, 10గంటలకు పూర్ణాహుతి, 10 :45కు స్వామివార్లకు పుష్పార్చన ,12కు నివేదన, హారతి మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వేదపడితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్దఎత్తున్న హాజరై స్వామి ఆశీస్సులు పొందాలని పేర్కొన్నారు.

యోగ సాధన ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నల్లకుంటలోని టిమ్రిస్‌లో విద్యార్థులకు శిక్షణా శిభిరం కొనసాగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న ప్రభుత్వ హోమియో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కళావతి మాట్లాడుతూ ప్రతిరోజు యోగ సాధన చేయడం వల్ల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునని చెప్పారు. విద్యార్థులు చిన్నతనం నుంచే యోగపై అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వాణిశ్రీ, యోగా ఇన్‌స్ట్రక్టర్ భవాని, స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

యువతను కవిత్వం సాహిత్యంవైపు మరల్చడమే లక్ష్యం : డా. నామోజు బాలాచారి

రవీంద్రభారతి, జూన్ 19 ప్రభాతవార్త : యువతను సాహిత్యం, కవిత్వం వైపు మరల్చడం, కవిత్వ నిర్మాణ పద్ధతులను సవివరంగా బోధించి యువ కవులను ప్రోత్సహించడం ధ్యేయం, ప్రధాన లక్ష్యంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఒకరోజు కవిత్వ కార్యశాల ఏర్పాటు చేసినట్లు అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి అన్నారు. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కవిత్వ నిర్మాణ పద్ధతులపై నిర్వహించిన ఒకరోజు కవిత్వ కార్యశాలను బాలాచారి ప్రముఖ కవి డా. యాకుబ్, ప్రముఖ కవి, సాహితీవేత్తలు డా. ఏనుగు నరసింహారెడ్డి, డా. నాళేశ్వరం శంకరం తదితరులతో కలిసి కార్యశాలను లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యశాలకు విశేష స్పందన లభించిందని, అన్ని రంగాలకు చెందిన 120మంది ఉత్సాహం కార్యసిద్ధితో పాల్గొన్నారని తెలిపారు. ఇందులో 20 నుండి 60ఏళ్ల వయస్కులు రావడం, కార్యక్రమంలో పెద్దయెత్తున సాహితీవేత్తలు కూడా పాల్గొనడం విశేషం. కవిత్వ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఉదయం ప్రముఖ కవి, సాహితీ

ఔత్సాహికులకు శిక్షణిస్తున్న డా. ఏనుగు నరసింహారెడ్డి, బాలాచారి, యాకూబ్ తదితరులు

వేత్త, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి కార్యదర్శి డా. ఏనుగు నరసింహారెడ్డి వాక్యం-కవితా వాక్యం అనే అంశంపై, మధ్యాహ్నం ప్రముఖ కవి, సాహితీవేత్త డా. నాళేశ్వరం శంకరం కవిత్వం-ఎత్తుగడ, నడక, ముగింపు అంశాలపై శిక్షణ కావించారు. ముగింపు కార్యక్రమంలో సీనియర్ సంపాదకుడు బైపా దేవదాసు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహించిన కవిత్వ నిర్మాణ పద్ధతులు ఒకరోజు కవిత్వ కార్యశాల విజయవంతంగా ముగిసింది.

ప్రపంచాన్ని సదర్మరాజ్యంగా మార్చాలన్నదే బోధిసత్వ అంబేద్కర్ ఆశయం

రవీంద్రభారతి, జూన్ 19 ప్రభాతవార్త : బౌద్ధధర్మం ప్రజల వరకు మాత్రమే కాదని, సశాస్త్రీయం, విశ్వజనీయమైన ఈ ధర్మాన్ని దేశంలోనే కాక ప్రపంచంలోని ప్రజానీకాన్ని దుఃఖం నుండి విముక్తులను చేసేందుకే బుద్ధుడు రూపొందించాడని, ఆ ధర్మసూత్రాలైన స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, మైత్రి, కరుణ అందరికీ అవసరమని, యావత్ ప్రపంచాన్ని సద్ధర్మరాజ్యంగా మార్చాలన్నదే బోధిసత్వ అంబేద్కర్ ఆశయమని వక్తలు అన్నారు. దుఃఖ నివారణా మార్గాన్ని చూపెట్టిన బుద్ధుని అనుసరించేందుకు బాబాసాహెబ్ ఈ దీక్షా కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ లత రాజా ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ట్రస్టీ ఉపాసక కె.కె.రాజా నేతృత్వం, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ పిఇఎస్, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బిఎస్ఐల శుభాభినందనలతో బుద్ధ ధమ్మ మిషన్ సమర్పణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో గురువారం రాత్రి జరిగిన బోధిసత్వ అంబేద్కర్ గ్రంథావిష్కరణ ఈ కార్యక్రమానికి ఏపి మాజీ డీజిపి ఉపాసక సి.ఆంజనేయరెడ్డి (విశ్రాంత ఐపిఎస్) ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాప్రపూర్ణ డా. యెండ్లూరి అనువాదం, ఉపాసక శ్యామ్

బోధిసత్వ అంబేద్కర్ గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఆంజనేయరెడ్డి, శ్యామ్‌తాగడె, కె.కె.రాజ, సురేష్, బిక్కు తదితర అతిథులు

తాగడె రచించిన బోధిసత్వ అంబేద్కర్ పుస్తకాన్ని బిక్కు, పిఇఎస్ కార్యదర్శి టి.సురేష్, తెలంగాణ రాష్ట్ర బిఎస్ఐ అధ్యక్షుడు ఉపాసక జి.పరంధాములు, ఆహ్వానితులు ఉపాసకులు కె.కె.రాజా, పిఎస్ఎన్.మూర్తి, ఎస్.సిద్దోజి రావు తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. ముందుగా కె.కె.రాజ సభకు ఆహ్వానం పలికారు. బుద్ధుని బోధనల వెలుగులో బోధిసత్వ అంబేద్కర్ తన ధర్మదీక్షానంతరం వివరించిన విధంగా సమాజాన్ని పునర్నిర్మాణం చేయాలన్న ఉద్దేశ్యంతోనే ఈ గ్రంథాన్ని వ్రాసారన్నారు. కుటుంబంలోను, సంఘ జీవనంలోను నిజమైన బౌద్ధధమ్మ ఆచరణ కోసం, బౌద్ధ సాంస్కృతిక గుర్తింపును బలపరచి అభివృద్ధిపరచడానికి వివిధ పద్ధతులు మార్గాలను ఈ పుస్తకంలో సూచించినట్లు చెప్పారు.

ఇంటి నిండా రక్తపు మరకలు...

-ఐఎస్ సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం

సైదాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓల్డ్ సంతోష్‌నగర్‌లో తాళం వేసి ఉన్న ఒక ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటన స్థానికంగా ఒక్కసారిగా కలకలం సృష్టించింది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇంటి తలుపులు పగుల గొట్టి లోనికి వెళ్లి చూడగా ఇంట్లో మొత్తం రక్తపు మరకలు కనిపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. రక్తపు మరకలు పోలీసులను సైతం ఉలిక్కి పాటుకు గురిచేశాయి. క్లూస్‌టీం, ఫోరెన్సిక్ టీంలను రప్పించి ఆధారాలు సేకరించారు. తాళం వేసి ఉన్న ఆ ఇంట్లో ఎవరు ఉంటున్నారన్న వివరాలను స్థానికుల నుంచి సేకరించారు. ఆ ఇంటికి ఎవరెవరు వచ్చిపోయే వారు అనే వివరాలు తెలుసుకోవడానికి పరిసర ప్రాంతాల్లోని సిసి టివి పుటేజిలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తుంది.

కుటుంబ సభ్యుల గొడవే..?

పోలీసుల దర్యాప్తులో బీహార్‌కు చెందిన ధర్మేందర్ కుమార్(34)తో పాటు మొత్తం ఆ ఇంట్లో అయిదుగురు వ్యక్తులు ఉంటున్నట్లుగా తెలిసిందని సమాచారం. ధర్మేందర్ కుమార్ తరచుగా మద్యం సేవించి వచ్చేవాడు. ఇదే క్రమంలో బుధవారం రాత్రి కూడా పీకలదాక మద్యం సేవించి ఇంటికి వచ్చి మిగతా వారితో గొడవ పడ్డాడు. మద్యం మత్తులో కిటికీని చేతితో పగులగొట్టి చేతిని కోసుకున్నాడు. దీంతో ఇంటి నిండా రక్తపు మరకలు ఏర్పడ్డాయి. గొడవ అనంతరం మిగతా నలుగురు ఇంటి నుంచి బయటకు వెళ్లిపోగా ధర్మేందర్ మాత్రం మద్యం మత్తులో ఇంట్లోనే పడుకున్నాడు. మత్తు వదిలిన తర్వాత మెలుకవ వచ్చిన అనంతరం ఇంటికి తాళం వేసి తాను కూడా బయటకు వెళ్లి పోయాడు. అయితే ఇంట్లో రక్తం మరకల దుర్వాసన రావడంతో స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ధర్మేందర్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లుగా తెలుస్తుంది.

చేతి కోసు కోవడం వల్లేనే లేక..?

ఇంట్లో రక్తపు మరకలు పెద్ద ఎత్తున ఉండడంతో పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. ధర్మేందర్ కుమార్ చేతి కోసుకోవడం వల్లే రక్తపు మరకలు ఏర్పడ్డాయా లేక మరేదైనా ఉందా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఇంట్లో ఉండే మిగతావారి వివరాల గురించి కూడా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి

-సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు నర్సింగ్ రావు

అత్తాపూర్ జూన్ 19,ప్రభాతవార్త : ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావుపేర్కొన్నారు. రాజేంద్రనగర్ మండలంలోని మైలర్ దేవుపల్లి,లక్ష్మీగూడా, ఊడింగడ్డ, 10వ మహాసభ ఆనంద్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు కామ్రేడ్ పుస్తకాల నర్సింగ్ రావు , మరియు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ పానుగంటి పర్వతాలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.....దేశంలో మావోయిస్టులను ఏరివేత పేరుతో చంపుతాం అని బహిరంగంగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన మనిషి జీవించే హక్కును కాలరాయడమేనని,చర్చలు జరపడానికి సిద్ధం అని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ఆపరేషన్ కాగార్ ను ఆపాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ మండలంలోని అర్హులైనటువంటి నిరుపేదలందరికీ ప్రభుత్వం నుంచి రావలసినటువంటి పథకాలన్నీ కూడా అమలు చేయడానికి సిపిఐ పార్టీ కృషి చేయాలని ఆయన అన్నారు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండలంలో పేదల పక్షాన ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు మరియు

రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ఈ మాసభలు నూతన కమిటీని ప్రకటించారు. మైలర్ దేవుపల్లి కార్యదర్శిగా మమ్మద్ కాజా,సహాయ కార్యదర్శిగా సయ్యద్ సర్వర్ ముగ్గురు కమిటీ నెంబర్లను ఎన్నుకున్నారు, లక్ష్మీగూడా కార్యదర్శి జి.సదానంద గౌడ్ సహాయ కార్యదర్శిలుగా కే.మధు, మమ్మద్ కాజా మొహీనుద్దీన్, కమిటీ నెంబర్లుగా ముగ్గురిని ఎన్నుకున్నారు ..ఊడింగడ్డ శాఖ కార్యదర్శిగా పి.ఉషన్ ను సహాయ కార్యదర్శిగా ఆర్. రాములు ని మరియు ముగ్గురు కమిటీ నెంబర్లను ఎన్నుకున్నారు. మరియు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి రియాజ్ మరియు సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జె.విజయ్ ఆనంద్ గౌడ్,మహ్మద్ షఫీ సిపిఐ మండల ఆఫీస్ కార్యదర్శి సత్యం గారు మరియు మన్నన్ బాయ్, వాహిద్, సత్తార్, భాష భాయ్, జాంగిర్, కాజా భాయ్, శ్రీకాంత్, రిత్విక్ గౌడ్ సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కేంద్రాలను సందర్శించిన కార్పొరేటర్

చిక్కడపల్లి, జూన్ 19 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ వి వి గిరి నగర్ కమ్యూనిటీ హాల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్ "నివి చారిటబుల్ ట్రస్ట్" వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల ఉచిత బ్యూటిషన్ శిక్షణ.. కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ గురువారం సందర్శించి పర్య వేక్షించారు. శిక్షణ అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ మహిళలతో మరియు శిక్షణనిచ్చే టిచర్ ప్రవీణ తో కార్పొరేటర్ మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు త్వర లో స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వారికి బ్యూటీ షన్ గా మంచి ఉద్యోగ అవకాశం కల్పించేందుకు సహకరిస్తాం అని కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాన్ని సందర్శించిన కార్పొరేటర్ పావనీ వినయకుమార్

వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళలు, విటుడి అరెస్టు

సైదాబాద్, జూన్ 19 ప్రభాతవార్త: గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీసల్‌బండ చౌరస్తా సమీపంలో గత కొద్ది రోజులుగా ముగ్గురు మహిళలు ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసి ముగ్గురు మహిళలతో పాటు ఒక విటుడిని అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని సంతోష్‌నగర్ పోలీసులకు అప్పగించా రు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

వర్మీ కంపోస్టు ఎరువు తయారీపై విద్యార్థులకు అవగాహన

నార్సింగి, జూన్ 19 ప్రభాతవార్త : వంద రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు "వర్మీ కంపోస్టు ఎరువు" తయారీ విధానంను చూపించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రోజూ ఇళ్లల్లో వెలువడే చెత్త నుంచి ఎరువును తయారు చేసుకొని మొక్కలకు వేసుకోవవాలని, ఈ విషయంపై విద్యార్థులు, గృహిణులకు అవగాహన పెంచుతున్నామన్నారు. రసాయనాలతో కూడిన ఎరువులు వేయడం వలన పర్యావరణం పాడవుతుందని, సహజ సిద్దంగా తయారు చేసిన ఎరువులను వాడి పండించిన కూరగాయలు, ఆహార ధాన్యాలు, పళ్లను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. సాధ్యమైనంత వరకు పిల్లలు, పెద్దలు అందరూ బయటి ఆహారం, చిరుతిండిని తగ్గించి ఇంటిలో అమ్మ తయారు చేసిన ఆహారంను తీసుకుంటే అనారోగ్యం మన దరికి చేరదన్నారు. సేంద్రీయ ఎరువులు వాడడం వలన భూమి సాంద్రత పెరుగుతుందని, కాలుష్యం ఏర్పడదని, ఇలా సాగు చేసి పండించిన ఆహార ధాన్యాలు తిన్న ప్రజలూ ఆరోగ్యంగా ఉంటారని కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి వివరించారు. రసాయన ఎరువులు వాడకంను పూర్తిగా తగ్గించేందుకు అన్నదాతలు శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే వట్టినాగులపల్లిలో మున్సిపల్ నుంచి సేకరించిన చెత్త నుంచి సేంద్రీయ ఎరువు తయారు చేసే విధానంను శ్రీచైతన్య విద్యార్థులకు చూపించారు. మహిళలు ఇళ్లలోనే తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోల్లో వేస్తే ఎరువుల తయారీ మరింత సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నార్సింగిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు "వర్మీ కంపోస్టు ఎరువు" తయారీ విధానంను చూపిస్తున్న దృశ్యం.

కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి రైల్‌రోకోకు ఎమ్మెల్సీ కవిత మద్దతు

చిక్కడపల్లి, జూన్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర శాసనసభ, శాసన మండలిలో పాస్ అయిన బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకుండా తాత్సారం చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి జూలై 17న రైల్ రోకో కార్యక్రమాన్ని చేపట్టబోతున్నటున్న తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సదానంద్‌గౌడ్ వివరించారు. ఈ మేరకు గురువారం శాసనమండలి సభ్యురాలు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను కలిసి మద్దతు ప్రకటించాలని కోరారు. బీసీ రిజర్వేషన్‌లకు చట్టబద్దత కల్పించడానికి సహకరించాలని కోరారు. బీసీ రిజర్వేషన్‌ల సాధన కోసం పోరాటానికి మద్దతు ఇస్తానన్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే ఆందోళనలకు కూడా అండగా నిలుస్తామన్నారు. యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరటానికి స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని ప్రశంసించారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు అనునిత్యం స్ఫూర్తినిచ్చే విధంగా సహకరిస్తామన్నారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం, గౌడ విద్యార్థి సంఘం, గౌడ ఎంప్లాయిస్ ఫెడరేషన్, గౌడ యువ జన సంఘం, గౌడ రచయితల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్‌గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గీతా గౌడ్, ఉపాధ్యక్షురాలు వి.శోభ గౌడ్, సుజాతాగౌడ్, విజయ్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సదానంద్‌గౌడ్ తదితరులు

లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండియా జాతీయ అధ్యక్షురాలిగా మందా రాజలక్ష్మి

జాతీయ కార్యవర్గంతో మందారాజ్యలక్ష్మి, రామచంద్రారెడ్డి,గుండ్లపల్లి శ్రీను తదితరులు

హైదరాబాద్,జూన్ 19,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా సామాన్య పౌరుల న్యాయ హక్కుల పరిరక్షణ, అవగాహన కొరకు చిత్తశుద్ధితో పనిచేసే లీగల్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షురాలిగా మందా రాజలక్ష్మిని ఆ సంస్థ జాతీయ,రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని మాజీ కారా సలహా మండలి చైర్మన్ మందా రామచంద్రారెడ్డి, ఎల్.ఆర్.సి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ తెలియజేశారు. ఖైరతాబాద్ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బిజెపి మాజీ జాతీయ ఉపాధ్యక్షులు శ్యామ్ జాజు, ఇండియన్ బాక్సింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు రాకేష్ మిశ్రా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలో జాతీయ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన మంద రాజ్యలక్ష్మి కి శుభాకాంక్షలు తెలిపారు. లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండియా మహిళ సాధికారతకు పెద్ద పీట వేస్తుందని, మహిళలను నాయకురాళ్ళుగా నిలపాలని, రానున్న రోజులలో రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ అధ్యక్ష స్థానాలు కేవలం మహిళలకే కేటాయించనున్నట్టు తెలపడం శుభసూచకమని అన్నారు. ఈ నిర్ణయం సంస్థకు మహిళల అభ్యున్నతి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

బూత్‌స్థాయి నుంచి బిజెపి బలోపేతానికి కృషి

-బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్

బిజెపి బూత్ శక్తి కేంద్రాల ఇంచార్జిల జాబితాను భరత్‌గౌడ్‌కు అందిస్తున్న టోపీ శంకర్ , శేషసాయి,

చిక్కడపల్లి, జూన్ 19 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని ఆ పార్టీ బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్ అన్నారు. గురువారం బిజెపి బూత్ శక్తి కేంద్రాల ఇంచార్జ

వినియోగదారులకు నాణ్యమైన పదార్థాలను అందించాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 19, ప్రభాతవార్త : వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మునిసిపల్, మెప్మా ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ప్రశాంతనగర్ కాలనీలో వీధి విక్రయదారుల ఫుడ్ ఫెస్టివల్ ను, అమ్మకం స్టాల్‌లను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ వీధి విక్రయదారులు తమ ప్రతిభను ప్రజలకు పరిచయం చేయడానికి స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్స్ వంటి కార్యక్రమాలు ఒక మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. వినియోగదారులకు శుచి, శుభ్రత తో కూడిన నాణ్యమైన పదార్థాలు విక్రయించే వీధి వంటకాలకు డిమాండ్ ఎల్లప్పుడు ఉంటుందని కలెక్టర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలో జరిగే వివిధ సంస్థలలో వారి ఉత్పత్తులను విక్రయించడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని మెప్మా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని 25 మంది వీధి విక్రయదారులు ఈ ఫుడ్ ఫెస్టివల్లో పాల్గొని వారు తయారుచేసిన ఆహార ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడి మెప్మా గీత, మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ నుంచి ఏడుపాయలకు ప్రత్యేక బస్సు

హుస్నాబాద్ రూరల్, జూన్ 19, ప్రభాతవార్త : హుస్నాబాద్ బస్‌డిపో నుంచి ఏడుపాయల దుర్గామాత దేవస్థానానికి ఈనెల 27వ తేదీన ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేసినట్లు డిఎం వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గామాత అమ్మవారి దర్శనానికి వెళ్లాలనుకునే భక్తులు ఈ బస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 7382847624 , 7372852772కు సంప్రదించాలన్నారు.

కిషన్‌నగర్‌లో రైతుల రాస్తారోకో

రాస్తారోఖో చేస్తున్న రైతుల దృశ్యం

హుస్నాబాద్ టౌన్, జూన్ 19, ప్రభాతవార్త : మండలంలోని కిషన్‌నగర్ లో గురువారం మీర్జాపూర్ రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు తమ భూముల నుండి పోవద్దని నిరసన వ్యక్తం చేశారు. తమకు ఉన్నవే తక్కు వభూములని ఆ భూములు కాల్వలకు తీసుకుంటే తాము ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. కష్టపడి సంపాదించుకున్న భూములను వదులుకోబోమని అవసరమైతే ప్రాణ త్యాగానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. చివరకు అధికారులు రైతులకు నచ్చచెప్పడంతో ఆందోళన విరమించారు.

వానలు కురవాలని బతుకమ్మ ఆట

కొత్తపల్లిలో బతుకమ్మ ఆట ఆడుతున్న మహిళలు

రాయపోల్ జూన్ 19 ప్రభాతవార్త : వర్షాలు కురవాలని కోరుతూ రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆట ఆడారు. గురువారం కొత్తపల్లి గ్రామ పంచాయితీ వద్ద నీళ్ల బిందెను మధ్యలో పెట్టుకొని మహిళలు వానా పాటలు పాడుతూ బతుకమ్మ ఆట ఆడారు. ఈ సందర్భంగా మహిళలు మట్లాడుతూ.. తాము వెసుకున్న పంటలు ఎండిపోతున్నాయని, మరికొందరి రైతుల పంటలు వర్షాలు తేక సరిగ్గా మొలకెత్తలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మృగశిర కర్తె ముగింపు దశకు వచ్చిన ఇంక వర్షాలు కురవడంలేదని, వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురుపించాలని వారు వేడుకున్నారు.

పనిచేసేవారికి పదవులు వాటంతట అవే వస్తాయి

కొండపాక, జూన్ 19, ప్రభాతవార్త : పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పదవులు వాటంతటవే వస్తాయని బిజెపి మండల అధ్యక్షుడు అనుముల సంపత్‌రెడ్డి అన్నారు.గురువారం కుకునూరుపల్లి మండల నూతన కమిటీని మెదక్ ఎంపి రఘునందన్‌రావు, జిల్లా అధ్యక్షుడు శంకర్‌ముద్దిరాజ్ అదేశాల మేరకు ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.పార్టీ నిబంధనలకు కట్టుబడి పనిచేయాలని, పార్టీ సిద్దాంతాలు పాటించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో మోజార్టీ స్థానాల్లో అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని, ప్రతి కార్యకర్త, ప్రతి పదాధికారి క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. బిజెపి మండల ఉపాధ్యక్షులుగా దాసరి స్వామి,మంద రాజు, గట్టు అనిల్, సున్నం అశోక్, ప్రధాన కార్యదర్శులుగా బోనాల రాజు, రెడ్డమైన నాగరాజు, సంయుక్త కార్యదర్శులుగా గుర్రాల స్వామి, దొంతి సత్తయ్య, బట్టు ప్రేమ్ చందర్‌రెడ్డి, రాగం రమేష్, మారో 30 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు అయన తెలిపారు.

ప్రధాని మోడీ సుపరిపాలనతోనే దేశాభివృద్ధి

బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాధామల్లేష్‌గౌడ్

నర్సాపూర్ జూన్ 19, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనతోనే దేశం అభివృద్ధి చెందుతుందని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్‌లోని చిల్డ్రన్స్ పార్క్‌లో 9,10, 11, 12 వార్డుల్లోని శక్తి కేంద్రంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ బోర్‌వెల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా సింధూర్ పేరిట పాకిస్తాన్ పై ప్రతీకారం, 370 ఆర్టికల్, తలాక్ తలాక్ తలాక్, రైతులకు కిసాన్ సమాన్ యోజన, రోడ్లు, రైల్వే లైన్లు వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను 11 సంవత్సరాల్లో బిజెపి ప్రభుత్వం సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోనర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్,నారాయణ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు గుండం శంకర్, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు, నర్సాపూర్ మండల్ బిజెపి పార్టీ అధ్యక్షులు నీలి నాగేష్, బీజేవైఎం నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కృష్ణ, శక్తి కేంద్ర ఇన్చార్జ్ మహేందర్, బూత్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, క్రాంతి, చరణ్, బిజెపి నాయకులు నగేష్ గౌడ్, శేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్లేష్ గౌడ్

ధరణిలో వచ్చిన సమస్యలకు భూభారతిలో పరిష్కారం

ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నిజాంపేట్ జూన్ 19 ప్రభుతవార్త : మండల పరిధిలోని రామ్‌రెడ్డిపేట్ గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సుకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు గత ప్రభుత్వం, రైతులు సాగు చేస్తున్న అసైన్మెంట్ భూములను ఇతర భూములను నిషేధిత జాబితాలో పెట్టడంవల్ల రైతులు బ్యాంకు రుణాలు పొందలేక, ప్రభుత్వ సహాయం అందుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం వల్లన రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గతంలో మాదిరి ఎక్కడో కూర్చుని రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఇక ఉండదన్నారుఎవరైనా వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ముందుగా సర్వే జరిపి నిర్ణీత మ్యాప్ లో హద్దులు పేర్కొంటారని ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్న అటవీ రెవెన్యూ వివాదంలో ఉన్న భూముల సమస్యలు పరిష్కరించాలని గ్రామంలో రోడ్డు సమస్యలను కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారత్ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని అన్నారు భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత వ్యవధి లోపు పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్ రావాల్సి వచ్చేదని భూభారతి చట్టంతో 90 ఆర్డీవో తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారుసమస్యలు ఉంటే క్షేత్రస్థాయి విచారణ జరిపి ఇరువర్గాలతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తు రెవెన్యూ సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేస్తారని ఆన్లైన్లో నమోదు చేసిన దరఖాస్తులను నిర్ణయిత వ్యవధిలో ఆర్డీవోలు, తహసిల్దార్ వారి స్థాయిలోనే దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామ ప్రజలదే అని కలెక్టర్ తెలిపారు. అటవీ భూములు బౌండరీ ఏర్పాటుచేసి కాపాడాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ ఫారెస్ట్ అధికారులతో సర్వేజరిపించి వివాదాల్లో ఉన్న భూముల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని కలెక్టర్ ఈసందర్భంగా రైతులకు సూచించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి చలపతిరావు నారాయణఖేడ్ ఆర్‌డిఓ అశోకచక్రవర్తి, నిజాంపేట్ ఎంపీడీవో సంగ్రామ్ తహసిల్దార్ నాగజ్యోతి మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ మాజీ ఎంపిటిసి లింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ సెట్ దారం శంకర్ సెట్ మాజీ ఎంపిటిసి మన్నె కృష్ణ మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పుట్టి భూమేష్ పాల్గొన్నారు.

'బనకచర్ల ప్రాజెక్టు'ను అడ్డుకోవాలి

సిద్దిపేట రూరల్ (చిన్నకోడూరు), జూన్ 19, ప్రభాతవార్త : బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం అడ్డుకోకపోతే సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ద్రోహిగా, చేతగానీ దద్దమ్మగా తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా మిగిలిపోతారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్‌లఫోరం మండల మాజీ అధ్యక్షుడు కాముని ఉమేష్‌చంద్ర అన్నారు. చిన్నకోడూరులో గురువారం వారు మాట్లాడుతూ, ఎపి సర్కారు గోదావరిపై నిర్మించాలని చూస్తున్న బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతగానితనంతో గత బిఆర్ఎస్ప్రభుత్వం, కెసిఆర్, హరీష్‌రావులపై నెపంనెట్టి రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై కెసిఆర్, హరీష్‌రావులపై అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పుట్టిన పార్టీ, తెలంగాణను సాధించిన పార్టీగా ప్రజల పక్షాన మాత్రమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్

మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

సర్కారు బిఆర్ఎస్‌పై విమర్శలు,ఆరోపణలు మానుకొని కేంద్ర సర్కారుపై పోరాడి ఒత్తిడి తెచ్చి బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు కనకరాజు, కాల్వ ఎల్లయ్య, పానుగంటి రమేష్, ములకల కుంటయ్య, మొండయ్య, గుండెల్లి వేణు, గుజ్జ రాజు, రాజశేఖర్ రెడ్డి, మన్నె అనంద్, కన్నెబోయిన రాజు, దేవేందర్, ముమ్మిరి సాయి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పేదలకు సొంతింటి కల సాకారం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్ జూన్ 19, ప్రభాతవార్త: ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబానికి సొంత ఇంటి కల కావాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 6,7వ వార్డుల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందజేసి నిర్మాణాలకు భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన పేద వర్గాలలకు పక్కా ఇల్లు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను అందించాలనే సంకల్పంతో ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మెన్ రాజు యాదవ్, శివ్వంపేట్ పిఏసిఎస్ చైర్మెన్ వెంకటరామిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, రషీద్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్ గౌడ్,మహిళ నాయకురాలు వినోద, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, నర్సాపుర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, నర్సింలు సుధీర్ కుమార్ గౌడ్,సాగర్, అశోక్, మల్లేష్ యాదవ్, నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు తదితరులు పాల్గొనారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

హత్నూర, జూన్ 19 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తాలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రే కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎంఎ హకీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి కిష్టయ్య కొన్యాల వెంకటేశం, దుర్గారెడ్డి, శివరాజ్, మణిదీప్, పరిగుంతం కృష్ణ, సాయి వెంకటేశం గుప్తా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్, టిఆర్ఎస్ నేత చంద్రాగౌడ్

నర్సాపూర్ జూన్ 19, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ప్రజలను మభ్యపెడుతూ పలు పథకాలను అమలు చేస్తుందని టిఆర్ఎస్ నేత, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్ విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరంన్నర పాలనతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. దీంతో అధికారులకు సంబంధం లేకుండా స్థానిక నాయకులతోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంజూరు పత్రాలు ఇవ్వడం, నిర్మాణాల ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. రైతులకు రైతుభరోసా ఇప్పుడే ఇవ్వడంలో ఉద్దేశం ఏమిటని గత వానకాలం యాసంగి రైతు భరోసా ఇవ్వకుండా ప్రస్తుతం హడావుడిగా రైతు భరోసా ఇవ్వడం, అదీ రెండెకరాల్లోపే రావడం 4 ,5 ఎకరాలకు ఇంకా రాలేదన్నారు. అంతేగాక నగరంలో హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడం, బడాబాబులు బంధువుల ఇండ్లు హైడ్రా పరిధిలోకి వచ్చిన వాటిని కూల్చివేయకపోవడం విడ్డూరమన్నారు. హడావుడిగా సొంత పార్టీ వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం, రైతు భరోసా కొందరికి ఇవ్వడం పూర్తిగా ఇవ్వకపోవడం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు 6 గ్యారంటీలు ఏమయ్యాయి ప్రశ్నించారు. ఇప్పటివరకు వృద్ధాప్య పింఛన్లు 4 వేలు ఇవ్వడం లేదని, కల్యాణలక్ష్మి లో తులం బంగారం ఏమయిందని, గృహలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 పథకం, నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ వంటి పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు. కేవలం స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే హడావుడిగా ఇందిరమ్మ ఇండ్ల పథకం, రైతు భరోసా పథకం ప్రారంభించి ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. సంవత్సరంన్నర కాంగ్రెస్ ప్రజా పాలనతో ప్రజలు విసిగిపోయి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలో విశ్వాసం కోల్పోయింది అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని టిఆర్ఎస్ పార్టీ పై విమర్శలు మానుకోవాలని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చూపిస్తామని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రా గౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్‌హౌజ్

ములుగు, జూన్ 19 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఓపెన్‌హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌజ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. పోలీసులు నిర్వహించే విధివిధానాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోలీస్‌స్టేషన్‌లోని అన్ని విభాగాలను చూపించి ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల నమోదు ప్రక్రియ, సిసి కెమెరాలు, డిటెన్షన్ రూమ్, రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ తదితర అంశాలపై విద్యార్థులతో ఇంటరాక్టీవ్ స్టేషన్, పోలీస్ శాఖలో కెరీర్ అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ ఓపెన్‌హౌజ్ కార్యక్రమం ద్వారా పోలీసుల పట్ల విద్యార్థులు మంచి స్వభావం ఏర్పడి భవిష్యత్తులో చెడు మార్గాలకు వెళ్లకుండా మంచి మార్గాలు ఎంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

మాట్లాడుతున్న ఎస్ఐ విజయ్‌కుమార్

మోడి పాలనలోనే దేశం అభివృద్ధి : మాజీ ఎంపి

చేర్యాల, జూన్ 19,ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని భువనగిరి మాజీ ఎంపి భూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులుగౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో భూర నరయ్యగౌడ్ పాల్గొని మాట్లాడారు. 75 ఏళ్లుగా కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి చెందక దేశ ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, బీజేపి 11 ఏళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చెందడమేకాక సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. 370 ఆర్టికల్‌గాని ఆయోధ్య రామ మందిరంగాని అదేవిధంగా త్రిబుల్ తలాక్ అనే సున్నితమైన అంశాలను ఓటు బ్యాంకు రాజకీయాలకు తావియ్యకుండా ప్రజల సంక్షేమ, మేలుకు ఈ అంశాలను పరిష్కరించిన ఘనత నరేంద్రమోడిదని కొనియాడారు. అలాగే ప్రతి పౌరుని తలసరి ఆదాయం పెంచే విధంగా ఎన్నో చట్టాలను బీజేపి ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. సమావేశంలో

మాట్లాడుతున్న మాజీ ఎంపి భూరనర్సయ్యగౌడ్

పట్టణాధ్యక్షులు కర్క తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్‌గౌడ్, నర్ర మహేందర్‌రెడ్డి నాయకులు పోతుగంటి రామదాసు, సిద్దారెడ్డి, కోడం యాదగిరి, దండాల బిక్షపతి, ఎండి షాదుల్లా, మాచర్ల ప్రవీణ్‌గౌడ్, భానుచందర్‌గౌడ్, కొట్టె చంద్రమౌళి, నిమ్మ లక్ష్మారెడ్డి, నవీన్, దేవి శ్రీనివాస్, సందీప్ తదితరులు ఉన్నారు.

చేర్యాలలో కేక్‌ను కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

చేర్యాల, జూన్ 19,ప్రభాతవార్త : రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పట్టణంలోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి, పట్టణాధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, డిసిసి ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగంరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు మంజే మల్లేశం, మంచాల చిరంజీవులు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, భూమని బాలరాజు, నీలం సన్నీ, మాజీ కౌన్సిలర్ నరేందర్, నాయకులు పాల లక్ష్మీనారాయణ, తడక లింగం, భానుగౌడ్, అల్లం శ్రీనివాస్, మామిడాల నాగరాజు, గూడెపు మహేష్, అంబాల శ్రీనివాస్ ,పోతుగంటి ప్రసాద్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్‌లో కేక్ కట్‌చేస్తున్న బండారు శ్రీకాంత్‌రావు తదితతులు

గజ్వేల్ టౌన్, జూన్ 19 (ప్రభాతవార్త): పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేసరి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు కేక్ కట్‌చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు, నాయకులు వేణుగోపాల్, తూంకుంట విష్ణువర్ధన్‌రెడ్డి, భూమ్‌రెడ్డి, హనుమంతరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, రాజలింగంగౌడ్, స్వామి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, మంగలి స్వామి, కుమ్మరి నందన్, నవీన్‌గౌడ్, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ నాయకులు నాయిని శ్రీనివాస్, అరికెల స్వామి, నిమ్మరాజు రవి, నర్సింలు, అశోక్, వెంకటేష్, నరేందర్, రాజు, లింగం తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో...

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న హరికృష్ణ

సిద్దిపేట అర్బన్, జూన్ 19, ప్రభాతవార్త : ఎఐసిసి అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవరం ప్రతి కార్యకర్తపై ఉందని ఆ పార్టీసిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ఐ ఆధ్



మాట్లాడుతున్న తహసీల్దార్ విష్ణుసాగర్

రెవెన్యూ సదస్సులో 130 దరఖాస్తుల స్వీకరణ

మనూర్, జూన్ 19, ప్రభాతవార్త: ఇటీవల మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కొరకు 130 మంది రైతులు ధరఖాస్తులు చేసుకున్నట్లు తహసీల్దార్ విష్ణుసాగర్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో తహీసీల్దార్ మాట్లాడుతూ అందిన ధరఖాస్తులను పరిశీలించి దశల వారిగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్కుమార్,ఆర్ఐ శంకర్రెడ్డి,భాజమైనుద్దీన్, గోపాల్, రఘురాం, తిరుమల నర్సింహారెడ్డి, సతీష్, జూపాల్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 9 కోట్ల 50 లక్షల 16 వేల రైతుబంధు చెల్లింపు

మాట్లాడుతున్న ఎవో మహేష్చౌహాన్

మనూర్, జూన్ 19, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పంటల పెట్టుబడికి గాను అందిస్తున్న రైతుబంధును మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 11704 మంది రైతులకు 9కోట్ల 50లక్షల 16వేల వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయినట్లు మండల వ్యవసాయ అధికారి మహేష్ చౌహాన్ తెలిపారు. మండలంలో 13993 మంది రైతులు ఉండగా ఈ నెల 18వ తేదీవరకు 11704 మంది రైతులకు రైత బంధు అందినట్లు వివరించారు. జూన్ 5వ తేదీవరకు భూములు కొనుగోలు చేసి పట్టా పాసు పుస్తకాలు అందుకుని రైతుబంధుకు ధరఖాస్తులు చేసుకున్న అందరికి రైతుభరోసాను అందచేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 20వ తేదీవరకు రైతులు పట్టా పాసు పుస్తకం, ఆధార్కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకాలు జిరాక్సులతో ధరఖాస్తులను క్లస్టర్ ఏఈఓలకు అందచేస్తే ఈ మారు సైతం రైతు బంధును అందుకుంటారని, అందుకు రైతులు ధరఖాస్తులు చేసుకోని రైతులు 20వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకుని రైతు బంధు లబ్దిని పొందాలని మహేష్ చౌహన మండల రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు సంగమేశ్వర్, ప్రవీణ్, వెంకటేష్, ప్రశాంత్లు ఉన్నారు.

కాకతీయనగర్లో బస్తీ దర్శన్

కాకతీయనగర్లో బస్తీ దర్శన్లో పాల్గొన్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, జూన్ 19, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్లో గురువారం బస్తీదర్శన్ నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు బూరుగడ్డ పుష్పనగేష్ జలమండలి మేనేజర్ లోకేష్ బస్తీ వసులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అండర్గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు, టీచర్స్ అపార్ట్మెంట్స్, వెంకటరావు రోడ్డులో డ్రైనేజీ పైప్లైన్ పనులపై గత బస్తీదర్శన్లో ప్రజలు తమ దృష్టికి తీసుకురాగా నిధులు మంజూరు చేయించుకున్నామని, త్వరలో పనులను ప్రారంభిస్తామన్నారు. అలాగే రమేష్బాబు గల్లిలో నూతన విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేయించేందుకు సంబంధిత విద్యుత్ అధికారులకు కార్పొరేటర్ ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు అమృత్సాగర్, కాలనీవాసులు నరేంద్రబాబు, ప్రతాప్రెడ్డి, జిలానీ, వెంకట్రావు, కృష్ణరెడ్డి, ఎస్ఎం రవి పాల్గొన్నారు.

రైతులకు సోయాబీన్ విత్తనాల పంపిణీ

సోయాబీన్ విత్తనాలను పంపిణీ చేస్తున్న సెట్విన్ చైర్మన్, ఏడిఏ

జహీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: న్యాల్కల్మండలంలోని గంగ్వార్ గ్రామంలోని మంజీర రైతుమిత్ర ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహకారంతో గురువారం పట్టణంలోని పివిఆర్ గార్డెన్స్లో ఏర్పాటుచేసిన సమావేశంలో సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి రైతులకు ఉచితంగా సోయాబీన్ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిధర్రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని కోహీర్ మండలం దిగ్వాల్, బద్రి, గురుజువాడ, మొగుడంపల్లి మండలం గొట్టిగార్పల్లి గ్రామాలకు చెందిన రైతులకు మొదటి విడతగా సోయాబీన్ విత్తనాలను అందించామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ ఝరాసంగం, కోహీర్, న్యాల్కల్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల అధ్యక్షుడు హనుమంతరావుపాటిల్, రామలింగారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్రెడ్డి, మక్సుద్, పి నరసింహారెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, నాయకులు కొత్తపల్లి భాస్కర్రెడ్డి, కండెం నర్సింలు, మంజీరా రైతుమిత్ర అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సంఘం సభ్యులు, ఆయా మండలాల ఎవో, ఏఈఓలు పాల్గొన్నారు.

భూ భారతితో రైతులకు న్యాయం: నిర్మలాజగ్గారెడ్డి

సదాశివపేట, జూన్ 19, ప్రభాతవార్త : భూ భారతితో రైతులకు న్యాయం జరుగుతుందని టిజిఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి అన్నారు.గురువారం సదాశివపేట మండలం నిజాంపూర్లో భూభారతి కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. ధరణి పోర్టల్తో రైతులు అనేక సమస్యలు ఎదుర్కోన్నారన్నారు. ధరణితో ప్రజలు ఎదుర్కొంటన్న సమస్యలను తీర్చడానికే భూభారతి ప్రవేశపెట్టారన్నారు.

మాట్లాడుతున్న నిర్మలాజగ్గారెడ్డి

రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేయండి

మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి కాట శ్రీనివాస్గౌడ్

అమీన్పూర్, జూన్ 19 ప్రభాతవార్త : వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుని పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందచేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. రైతు భరోసా నిధులు జమకాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు, జిన్నారం మండలాలపరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల త్వరలో రైతులందరికీ రైతుభరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని కాట శ్రీనివాస్గౌడ్ తెలిపారు. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్ చెరు రైతాంగానికి కాట శ్రీనివాస్గౌడ్ హామీ ఇచ్చారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న కాటా శ్రీనివాస్ గౌడ్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్ రజిని

పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వండి...

రామాయంపేట, జూన్ 19, ప్రభాతవార్త : రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ రజనీకుమారి ఫిర్యాదులు స్వీకరించారు. గ్రామంలో సర్వేనెంబర్ 881 ప్రభుత్వ భూమిలో 100 మందికిపైగా రైతులు సాగు చేసుకుంటున్నారు. కానీ వారికి కొన్ని సంవత్సరాలుగా పట్టా పాస్ పుస్తకాలు మంజూరు కావడంలేదని ఫిర్యాదు అందజేశారు. ఫారెస్ట్, రెవిన్యూ భూ వివాదాన్ని పరిష్కరించాలని వారు తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

రామాయంపేట, జూన్ 19, ప్రభాతవార్త : రామాయంపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ..బికాం సిఏ, బికాం, బీజడ్సీ, ఎంజడ్సీ, ఎంఎస్సిఎస్, ఎంపిసీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం ఉందని, ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 23వ తేదీలోపు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేస్తున్నామని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం అందిస్తామని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత చెందిన ఎస్సీ, ఎస్టి, బిసి విద్యార్థినీలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందాలని సూచించారు.

ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన బోధన

రామాయంపేట, జూన్ 19, ప్రభాతవార్త : రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడం జరుగుతుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మల్లేశం అన్నారు. గురువారం కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్య పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. అనుభవం గల అధ్యాపకులతో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని సూచించారు. ప్రతి విద్యార్థి పై అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠాలు బోధించడం జరుగుతుందని చెప్పారు. ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు బాల ప్రకాష్, యాదగిరి, స్వామి పాల్గొన్నారు.

ప్రైవేటు బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి

చిన్నశంకరంపేట,జూన్ 19,ప్రభాతవార్త: పాఠశాలలకు చెందిన బస్సులు ఫిట్నెస్ తప్పనిసరిగా ఉండాలని మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలోని ప్రైవేటు స్కూల్స్ మేరిమాత, అభ్యాస పాఠశాలలకు చెందిన బస్సుల ఫిట్నెస్ పరీక్షలు చేశారు. బస్సులో సరైన సీట్లు ఉండాలని, అగ్నిమాపక సిలిండర్లు ఏర్పాటు చేయాలన్నారు. మెడి కల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని, బస్సు వెనుకవైపు అత్యవసర ద్వారాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఎస్ఐ నారాయణగౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రైవేటు బస్సుల ఫిట్నెస్ను పరిశీలిస్తున్న మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్

సంగారెడ్డిలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 19, ప్రభాతవార్త : పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం, మానవ హసనం నిరసిస్తూ పాలస్తీనాకు సంఘీభావంగా గురువారం సంగారెడ్డిలో సిపిఎం ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ నుండి న్యూ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద యుద్ధోన్మాదం నశించాలన్నారు. ప్రపంచ పటం నుండి పాలస్తీనా దేశాన్ని తొలగించాలనే కుట్రతో ఇజ్రాయిల్ దాడులు చేస్తుందని తెలిపారు. పిల్లలు, మహిళలతో సహా వేలాది మందిని బలి తీసుకుంటుందన్నారు. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, శరణార్థుల శిబిరాలు వేటినీ వదలడంలేదని, బాంబుల వర్షం కురిపిస్తోందన్నారు. ఈ మారణ హోమాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ చట్టాలను ఒప్పందాలను ఉల్లంఘిస్తూ తన ఇష్టం వచ్చినట్లుగా ఇరాన్ ఇజ్రాయిల్ పై దాడులు చేస్తుందని వాటిని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో దేశాలన్నీ ఈ దాడులను ఖండించాలని, ప్రపంచ శాంతిని నెలకొల్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, రేవంత్ కుమార్, కృష్ణ నాయకులు అశోక్, బాలరాజు, శ్రీనివాస్, మహేశ్, రాజేష్, అర్జున్, అలీ, దత్తు,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మనూర్/నాగల్గిద్ద, జూన్ 19, ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన రోత అనారోగ్యానికి గురికావడంతో కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందుకునేందుకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్రెడ్డి గురువారం 14వేల రూపాయలు, నాగల్గిద్ద మండలం శ్యామాతండాకు చెందిన జాదవ్ అంజిబాయికి 8వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నాయకులు నాగేందర్, పరమేష్, విఠల్రావు పాటిల్, నజీబ్ పరశురాం, ముజామిల్ వెంకటేశం, సల్మాన్, రాజు, వెంకట్, కిషన్, రాందాస్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ

నర్సాపూర్ జూన్ 19, ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ జాన్రెడ్డి అన్నారు. గురువారం పోలీస్స్టేషన్లో ఎస్సైలె బి లింగంతో కలిసి సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగించేందుకుగాను పోస్టర్లను ఆవిష్కరించామన్నారు. పోస్టర్లను నర్సాపూర్ పట్టణంలోని కోర్టు, ఆర్డీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం వద్ద, నర్సాపూర్ ఆర్టీసీ బస్టాండ్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఫోన్కాల్స్ వస్తే ఎత్తకూడదని సూచించారు. అలాగా ఏదైనా లింకు వస్తే పట్టించుకోవద్దని తెలిపారు. సైబర్ నేరాలు ఊబిలో ప్రజలు పడకూడదని ఉద్దేశంతో సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రజలు సైబర్ నేరాలకు బలి కావద్దని సిఐ జాన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ సేవలో ఉన్న తృప్తి ఎందులోనూ ఉండదు

గజ్వేల్ టౌన్, జూన్ 19 (ప్రభాతవార్త): ప్రజా సేవలో, సమాజ సేవలో ఉన్న తృప్తి ఎందులోనూ ఉండదని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సి.రాజమౌళి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణానికి చెందిన దూబకుంట నాగభూషణం 12వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం కుమారుడు, కోడలు దూబకుంట రుక్మయ్య, భాగ్యలక్ష్మి, మనుమరాలు, మనుమడు డాక్టర్ ప్రవీణ్, ప్రశాంతిలు కుటుంబసభ్యులతో కలిసి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్సి.రాజమౌళి మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం ఆలయ మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, మర్యాల భద్రయ్య, గందె సంతోష్, ఉమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికి రైతు భరోసా చేసిన ఘనత రేవంత్ సర్కారుదే

కొండాపూర్, జూన్ 17, ప్రభాతవార్త : రైతులందరికి రైతు భరోసా చేసిన ఘనత రేవంత్ సర్కారుదేనని అనంత సాగర్, మారెపల్లి ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ జాకీర్ అన్నారు. ఇందిరమ్మ ర్యాంలో పేదలందరికి న్యాయం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతును రాజును చేయడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

చెరుకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం

జహీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో 25 వేల ఎకరాల్లో 12 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు పంటను సాగు చేస్తున్న రైతన్నలను ఆదుకోవాల్సిన అవసరం అధికారులపై, పాలకులపై ఉందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరెత్తం సూచించారు. గురువారం పట్టణంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నరోత్తం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చక్కర కర్మాగారం లేకుండా, సరైన ధర లేకుండా రైతులు ఇబ్బందులు పడుతూ వస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కొత్తూర్(బి)లోని చక్కర కర్మాగారాన్ని నడిపించేలా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ చేసిన హామీని కర్మాగారంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. రాయికోడ్ మండలం మాటూర్ దగ్గర కొత్త చక్కెర కర్మాగారాన్ని ప్రారంభించినా కర్మాగారంలో చెరుకు క్రషింగ్ అంతంతమాత్రమే జరిగిందన్నారు.



మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీచైర్మన్ నరోత్తం

3 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల క్రషింగ్ సామర్థ్యం గల కర్మాగారం యాజమాన్యం 6 మండలాల్లోని గ్రామాల రైతుల నుంచి మాత్రమే అగ్రిమెంట్ చేసుకుందన్నారు. అగ్రిమెంట్ చేసుకున్న మండలాల్లో జహీరాబాద్, మొగుడంపల్లి మండలాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. చెరుకు రైతులు ఇబ్బందులు పడకుండా కొత్తూర్ కర్మాగారాన్ని ప్రారంభించేలా చూడాలని లేదా మాటూర్ కర్మాగారం జహీరాబాద్, మొగుడం పల్లి మండాలను చేర్చుకుని అగ్రిమెంట్ చేసు కునేలా చూడాలని, రైతులకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలని నరోత్తం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్, శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ ఎంపిడిఓగా సత్తయ్య

కొండాపూర్, జూన్ 19(ప్రభాతవార్త): కొండాపూర్ మండల అభివృద్ధి అధికారిగా యం.సత్తయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కంగ్టి మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎంపిడిఓగా పనిచేసిన శ్రీనివాస్రెడ్డి గత నెలలో పదవీ విరమణ చేయడంతో ఖాళీ ఏర్పడింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ సత్తయ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుండి తన వంతు సేవలను అందిస్తానన్నారు.

నేడు బోరంచ నల్లపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు

మనూర్, జూన్ 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని బోరంచ గ్రామంలో భక్తులచే నిత్య పూజలందుకుంటున్న నల్లపోచమ్మ ఆలయ హుండీని ఈనెల 20వ తేదీన లెక్కిస్తున్నట్లు ఈఓ శివరుద్రప్ప తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల సమక్షంలో ఆలయ హుండీని లెక్కిస్తామని శివ రుద్రప్ప వివరించారు.

కంగ్టిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

కంగ్టి, జూన్ 19, ప్రభాతవార్త: మండల కేంద్రంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు భూమి పూజ నిర్వహించి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కంగ్టి గ్రామానికి 26 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు ఎంపిఓ సుభాష్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ మనోజ్ పాటిల్, నాయకులు మహిపతి నాయక్, విజయ్కుమార్, దేవిదాస్, యాదయ్య, సిర్మనీ తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్లో...

సిర్గాపూర్, జూన్ 19, ప్రభాతవార్త: మండల కేంద్రంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు, నాయకులు భూమి పూజ నిర్వహించి నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. సిర్గాపూర్కు 46 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు పంచాయతీ కార్యదర్శి నవీన్రెడ్డి తెలిపారు. నిబంధనల మేరకు లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని నవీన్రెడ్డి లబ్దిదారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్రావుపాటిల్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తేజరావు పాటిల్, జమీల్, కాంగ్రెస్ నాయకులు సాబేర్, మొహమ్మద్ హుస్సేన్, విఠల్రావు, నాందేవ్, సోపానరావు, వాజీద్, బాబునాయక్, శాదుల్సహాబ్, ఖాజాసాబ్, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎస్బిఐలో 70వ వార్షికోత్సవ వేడుకలు



రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు అందచేస్తున్న సంగీత

జహీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త: భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్ఐబి) 70వ వార్షికోత్సవ వేడుకలను గురువారం పట్టణంలోని జాతీయ రహదారి పక్కలోగల బ్యాంక్లో ఘనంగా జరుపుకున్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎస్బిఐ మేయిన్ బ్రాంచితో పాటు పస్తాపూర్లోని ఎస్ఐబి అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు, ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు మేనేజర్ సునీత సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఖయ్రత్ అలీ, డాక్టర్ మనోజ్, బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ యం విజయ్కుమార్, సిబ్బంఇ నర్స్, సునీత, లాబ్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

కరుణించని వరుణుడు... ఆగమౌతున్న రైతన్న

వర్షాల కోసం వేచి చూస్తున్న అన్నదాత

ఝరాసంగం, జూన్ 19, ప్రభాతవార్త: పంటల దిగుబడికి రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తున్నా వరుణుడు కరుణించకపోతుండంతో అన్నదాతల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని చెప్పడం అతిశయోక్తి కాదు. అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులతో ప్రతిసారి రైతులు ఆగమైపోతున్నారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మండలంలోని ఆయా గ్రామాల్లో అధిక మంది రైతులు వర్షాధార పంటల సాగుపైనే ఆధారపడి ఉన్నారు. వేసవి కాలంలో దుక్కులు చేసుకుందామంటే అకాల వర్సాలు పడటంతో రైతులు భూములను సక్రమంగా దుక్కులు చేసుకోలేకపోయారు. ఖరీఫ్ సీజన్ ఆరంభం కావడంతో విత్తనాలు విత్తుకుందామంటే చిరు జల్లులు కురువడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. పలు గ్రామాల్లో విత్తనాలు విత్తుకున్న రైతులు మేఘాల వైపు ఎప్పుడు వర్షం కురుస్తుందా అని ఆకాశం వైపు ఆశగా కనురెప్పలాడ్చకుండా ఎదురుచూస్తూ ఉన్నారు. మేఘాలు కమ్ముకున్నా వర్షాలు పడకపోవడంతో రైతులు నిరాశగా ఇండ్లకు చేరుకుంటున్నారు. సకాలంలో వర్షాలు కురువాలని రైతులు గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు చేసుకుంటున్నారు. వరుణ దేవుడు రైతులపై కరుణించాలని వేడుకుందాం....

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

సదాశివపేట, జూన్ 19, ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని వెంకటపూర్ వెంకటేశ్వర మందర్ కమిటీ అధ్యక్షుడు శత్రఘ్ను అన్నారు. విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ ఉన్నతమైన విద్యను పొందాలన్నారు. మంచి పౌరులుగా దేశానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు నిజాంపూర్ అశోక్, కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి శరత్చంద్ర, సహాయ కార్యదర్శి పురం రజని, పాఠశాల ప్రధానాచార్యులు సంగమేశ్వర్ పాల్గొన్నారు.

సుతారిపల్లిలో యోగపై అవగాహన...

రామాయంపేట, జూన్ 19, ప్రభాతవార్త : ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగ శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రామాయంపేట మండలం సుతారిపల్లి గ్రామంలో గురువారం నాడు శిక్షకులు మద్దెల